జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 9 | జూన్ | 2026 • పేజీలు : 6



## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి రామారావు
- గర్భిణీలు సేవలను విని యోగించుకోవాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడు ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు తెలిపారు., ఈ కార్యక్రమాన్ని 10 సంవత్సరాల నుంచి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన, సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించడం, తల్లి-శిశు మరణాలను తగ్గించడం

మిగతా 2 లో...



## భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి..

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం

**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి** భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి. పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూ రు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు

మిగతా 2 లో...

## కొత్త లంకపల్లి రైల్వే బ్రిడ్జిని ఢీ కొట్టిన కె.వి.ఆర్ ట్రావెల్స్



- బస్సులో 36 మంది ప్రయాణికులు...4 గురికి తీవ్ర గాయాలు
- చెక్కపల్లి నుంచి హైదరాబాద్ ...తప్పిన పెను ప్రమాదం

**సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి)** అతివేగం తో వస్తున్న కె.వి.ఆర్ ట్రావెల్స్ పెనుబల్లి మండలం కొత్త లంక పల్లి రైల్వే బ్రిడ్జిని ఢీ కొట్టి,రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది.ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా చెక్కపల్లి నుంచి ఆదివారం రాత్రి హైదరాబాద్ కు బయలుదేరిన కె.వి.ఆర్ ట్రావెల్స్ కొత్తలంక పల్లి దగ్గర ఢీకొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. హై టెన్షన్ వైర్లు దగ్గర బస్సు బోల్తా పడితే బస్సులో ఉన్న వాళ్ళు మొత్తం పూర్తిగా సజీవ దహనం అయ్యే వాళ్ళు.ఆ సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు

మిగతా 2 లో...

## గ్రామీణ క్రీడాకారులు... ప్రపంచ స్థాయి వరకు ఎదగాలి

- క్రీడా ప్రాంగణం ను ప్రారంభించిన దయాకర్ రెడ్డి



2 లో...

## ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి...
- పాలేరు నియోజకవర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతంగా ప్రజా దర్బార్ నిర్వహణ..
- రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు...
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలంగాణ రెవెన్యూ

మిగతా 2 లో...

# మొక్కల కొనుగోలు రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచినా చింతకాని



**చింతకాని జూన్ 08 ప్రజాజ్యోతి :** నాగులవంచ పిఎసియస్ అద్యక్షులు నల్లమోతు శేషగిరిరావు అద్యక్షతన రాష్ట్ర ప్రబుత్వనికి కృతజ్ఞత సమవేశం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు పాల్గున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు రెవిన్యూ శాఖ మత్యులూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి నాయకులు రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించరు.ఈ సందర్భంగా అంబటి మాట్లడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో మొదటగా చింతకాని మండలంలో మొక్కజొన్నల కొనుగొలు కేంద్రాలు ఏర్పటు చెసారు అని అనుకున్నదాని కంటే అధికంగా పంట దిగుబడి రావటం,గోదాముల కొరత, హమాలీల సమస్య, లారీలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను అధిగమిస్తూ రాష్ట్ర ప్రబుత్వ పెద్దలు ఎప్పటికపుడు క్షేత్ర స్థాయి లో అధికారులకి దిశ నిర్ధేశం చెస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశారని పేర్కొన్నారు. నాగులవంచ చింతకాని పిఎసిఎస్ లు మొక్కల కొనుగోలులో అగ్రగామిగా నిలిచినందుకు చింతకాని పిఎసిఎస్ అద్యక్షులు కొండపల్లి శేకేర్ రెడ్డి, సిఇఒ శ్రీనివస రావు,నాగులవంచ పిఎసిఎస్ అద్యక్షులు నల్లమోతు శేషగిరి రావు సిఇఒ శ్రీనివసరావు గార్లని అభినందించారు. ఇది రైతులపట్ల ప్రభుత్వనికి ఉన్న విశ్వసనీయత అని , మొక్కజొన్నల కొనుగొలు కేంద్రాల ఏర్పటు చేసి రైతన్న కు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రెవిన్యూ శాఖ మత్యులూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు స్థానిక శాసన సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**చింతకాని మండలం లోని మొక్కల కొనుగొలు వివరాలు**

మొత్తం రైతుల సంఖ్య – 9450పిఎఎయస్ చింతకాని,18 గ్రామాల పరిధి లోని రైతుల సంఖ్య – 6700 క్వింటాళ్లు– 4,32,960 పిఎఎస్ నాగులవంచ, 8 గ్రామాల పరిధిలోని మొత్తం రైతుల సంఖ్య – 2740 క్వింటాళ్లు –2,33,370 మొత్తం: 6,66,330 క్వింటాళ్లు రైతులకు చెల్లించవలసిన రూ. 159,91,92,000/– నూట యాభై తొమిది కొట్ల తొంబై ఒక లక్ష తొంబై రెండు వేలు సకాలంలో మొక్కలు కొనుగోలు చేసి రైతన్నల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్న ప్రబుత్వం,హర్షంవ్యక్తం చెస్తున్న రైతన్నలు ఈ కార్యక్రమంలో నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు కన్నెబోయిన గొపి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, అబ్దుల్ నబీ ,నాగులవంచ సొసైటీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు,సిఈఒ శ్రీనివసరావు ,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మజి ఎంపిటీసీ బొర్ర ప్రసాద రావు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచమూర్తి రామకృష్ణ,నాయకులు ఆలస్యం బసవయ్య,యల్లంపల్లి నాగేశ్వరరావు,అలస్యం శ్రీనివస రావు,అంబటి శాంతయ్య మద్దినేని నాగేశ్వరరావు,బొర్ర లక్ష్మీనారాయణ సామినేని నాగ శ్రీనివసరావు , బండ్లమూడి రామరావు ,దండ హరీష్ ,తాత సుధాకర్ ,సామినేని వెంకటనర్సయ్య ఆళ్ల శ్రీనివసరావు ,మద్దినేని వెంకటేశ్వర్లు,ఆళ్ల అజయ్,మరియు అధికారులు సొసైటీ సిబ్బంది ,గ్రామస్తులు పాల్గున్నారు

# విద్యుత్ ప్రమాదంలో రెండు గేదెలు మృతి

- **విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న రైతులు**



**వైరా జూన్ 8 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని పుణ్య పురం గ్రామానికి చెందిన వాగదాని రామచంద్రయ్య, వాగదాని వెంకయ్య అను రైతులకు చెందిన రెండు పాడి గేదలు సోమవారం విద్యుత్ ప్రమాదానికి గుర్రై మరణించాయి. బాధిత రైతుల కథనం ప్రకారం, పుణ్య పురం పొలాల్లో అమర్చిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తక్కువ అడుగుల ఎత్తులో దిమ్మెలు కట్టించి రెండు ట్రాన్స్ఫార్మర్లు అధికారులు ఏర్పాటు చేశారు ఎత్తు తక్కువలో నిర్మించడంతో గేదెలు మేత కోసం అటుగా వెళ్లి విద్యుత్ తీగలకు తగిలి రెండు గేదెలు అక్కడికక్కడే విలవిల్లాడుతూ మరణించాయి. దగ్గర్లోనే ఉన్న రైతులు తమ కళ్ళముందే కుటుంబానికి ఆధారమైన గేదలు మరణించడం తట్టుకోలేక పోయారు. బోరున విలపించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, తమ కుటుంబానికి ఉపాదిరిస్తున్న పాడి గేదెలు మరణానికి కారణమైన విద్యుత్తు అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రెండు లక్షల విలువైన పాడి గేదలు కోల్పోవడంతో తమ కుటుంబాలకు ఉపాధి కోల్పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కొంతమంది గ్రామ రైతులు మాట్లాడుతూ, పొలాల్లో ఎత్తు తక్కువగా నిర్మించిన విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్లు వెంటనే హైట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఇలాగే వదిలేస్తే పశువులతో పాటు మనుషులకు కూడా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.

# యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య



**నేలకొండపల్లి, జనవరి 8 ప్రజా జ్యోతి:** మండలంలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన "చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఆజయ్ తండా కు చెందిన బాణోత్ గోపి (24) అనే యువకుడు తన ఇంట్లో అదివారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇంట్లో ఉరేసుకున్న యువకుడు కు స్థానికులు సీపీఆర్ చేశారు. కానీ ఫలితం కనిపించకపోవటంతో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. గ్రామానికి చెందిన ఓ వివాహిత తో వివాహేతర సంబంధం నేపథ్యంలో సదరు మహిళ వేధింపులు కారణంగా ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మృతుడు తల్లి జయమ్మ ఫిర్యాదు "మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# ఎస్ క్యూ ఐ సేవలు అభినందనీయం

**నేలకొండపల్లి, జూన్ 8 ప్రజా జ్యోతి :** స్పిరిట్ క్వెస్ట్ ఇంటర్నేషనల్ చేసిన సేవలు అభినందనీయమని ఇండియా బిషప్ ..రమేష్ బాలన్ అన్నారు. మండల పరిధి లోని కొత్తకొత్తూరు లో దహించు అగ్ని కృపా ప్రార్ధనా మందిరం లో పాస్టర్ బిషప్ వై.సతీష్రెడ్డి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు, బ్యాగుల పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎస్ క్యూఐ పాస్టర్ల సంక్షేమం కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలలో సేవ చేస్తున్న పాస్టర్ల ను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం ను అందించటమే సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. త్వరలో ఈ సంస్థలో పని చేసే పాస్టర్ల కు సామాజిక ఆరోగ్య భద్రతలను కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె.జె.సామ్యూల్ సన్, జోనల్ బిషప్ సతీష్రెడ్డి, జీ.ప్రకాషం, జే.సామ్యూల్, జోయ్స్టాజ్, వై.లలిత, ఎలియాజర్, జాన్వెస్లీ, మోషే, ప్రశాంత్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేకంగా విధానాలపై ఐక్యంగా పోరాడాలి




**వైరా, కొణిజర్ల జూన్ 8 ప్రజా జ్యోతి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా నాయకులు షేక్ ఖాసిం. ఎం గిరి. రైతులకు పిలుపు నిచ్చారు.అఖిల భారత రైతు కూలీ సంఘం కొణిజర్ల 6వ మండల మహాసభ పొట్లపల్లి శ్రీశైలం నగర్ లో జరిగింది. ముందుగా సంఘం సీనియర్ నాయకులు కామ్రేడ్ రొంటే గంగయ్య జండా ఆవిష్కరణ చేసిన అనంతరం.అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం. ఎం. గిరి మాట్లాడుతూ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు దశాబ్దాలుగా భూ పోరాటాలు నిర్వహించామన్నారు. దున్నేవానికి భూమి కావాలని అనేక త్యాగాలతో సాధించుకున్న పోడు భూములకు పట్టాలు కావాలన్నారు. గిరిజన, గిరిజనేతర్లకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రైతాంగం పండించిన పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర చట్టం కావాలని స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు ఐక్యమై రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముగ్గురు ప్రతినిధుల అధ్యక్షతన జరిగిన. ఈ మహాసభలో అరుణోదయ జిల్లా కార్యదర్శి కిషన్, గ్రామ పార్టీ కార్యదర్శి భాష, ఏఐకేఎంఎస్ మండల నాయకులు రాచబంటి, నాగులమీరా, గుగులోత్ బాబు, సీతయ్య, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం మండల కమిటీ అధ్యక్షులు. రెంటే గంగన్న, ప్రధాన కార్యదర్శి. పటాన్ కాసింఖాన్ లను ఎన్నుకున్నారు. మరో తొమ్మిది మంది కమిటీ సభ్యులను మహాసభ ఎన్నుకున్నారు.

# ఏరియా ఇంజనీర్ సోమశేఖర్ కు ఘన సన్మానం

- **ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్**



**సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి )** సింగరేణి సత్తుపల్లి ఏరియా ఇంజనీర్ గా కొడవటి సోమశేఖర్ రావు నూతనంగా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించిన,సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు పోగుల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసినారు. అనంతరం ఆయనను మర్యాదపూర్వకంగా ఐ ఎన్ టి యు సి జాయింట్ సెక్రెటరీ కుమార్ కలిసి,శాలువాతో సత్కరించి,పూలబొకే అందించి, శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ సత్తుపల్లి ఏరియా అభివృద్ధికి, కార్మికులకు మెరుగైన సేవలు అందించాలని ఏరియా ఇంజనీర్ సోమశేఖర్ ను కోరారు.కార్మికులకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఇండస్ట్రియల్ రిలేషన్ ను కొనసాగించాలని కోరారు. కార్మిక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మోహన్, రామకృష్ణ ,రాహుల్, మోహన్ లాల్,కోటి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- **వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్**



**బోనకల్, జూన్ 8 (ప్రజా జ్యోతి ):** నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ అన్నారు. బోనకల్ మండలంలోని విత్తన దుకాణాలు సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయినా బోనకల్ ఎఓ వినయ్ కుమార్, బోనకల్ హెడ్ కానిస్టేబుల్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని, స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. హెచ్ టి కాటన్ నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి , పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

## మండల పార్టీ అధ్యక్షుడుకి ఘన సత్కారం

- ఎమ్మెల్యే అండ దండలతో అభివృద్ధి చేస్తాను భీమిరెడ్డి
- కొత్తూరు,ఎన్టీఆర్ కాలనీ, రేజర్ల అభివృద్ధిలో ముందు ఉంచుతాను... సుబ్బారెడ్డి






**సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి)** ఇటీవల సత్తుపల్లి మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన, రేజర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డిని కొత్తూరు, ఎన్టీఆర్ కాలనీ వాసులు ఆయన స్వగ్రాహానికి వెళ్లి ఘనంగా సోమవారం సత్కరించారు. ఆయనకు పూలమాలలు, బొకేలు శాలువాలతో సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులు,అండదండలతో చిన్న వయసులో మండల పార్టీ అధ్యక్ష పదవి రావడం చాలా ఆనందమని, వారి సహాయ సహకారాలతో రేజర్ల,కొత్తూరు,ఎన్టీఆర్ కాలనీ అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతానని, ఇప్పటికే మేజర్ల గ్రామాన్ని 90% అభివృద్ధి చేశానని, మిగిలిన గ్రామాలను ఇంకా అభివృద్ధి చేసి,నాకు ఈ పదవి ఇచ్చిన నాపై నమ్మకంతో ఉంచిన, ప్రజలకు మెరుగైన సేవలు చేస్తానని అన్నారు. ప్రజల కోసం సేవే పరమావధిగా పనిచేస్తానని,ప్రజాప్రతినిధి ఎల్లప్పుడూ ప్రజలతో ఉండుకుంటూ,వారికి సేవ చేస్తేనే మన పదవికి న్యాయం జరుగుతుందని, అర్ధరాత్రి ఆపద వచ్చిన ఆదుకునే కెపాసిటీ ఉందని, ఇప్పటికే రేజర్లలో ఎన్నో సేవలు చేసి,ప్రజాదరణ పొందినానని తెలియజేశారు. ఇంకా మెరుగైన సేవలు చేసి, శాసన సభ్యురాలికు, ప్రజలకు మంచి పేరు తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా,9వార్డు కౌన్సిలర్ జగన్నాథం శ్రీనివాసరావు, పాస్టర్లు , అలవాల కరుణాకర్,నందికోల యాకోబు,నాయకులు బొమ్మిరెడ్డి కేశవరెడ్డి,దేసిరెడ్డి వెంకట రామిరెడ్డి,కొత్తపల్లి ప్రభాకర్ రావు, పర్సా రాంబాబు,రంగా, రవి కాంగ్రెస్ నాయకులు, సుబ్బారెడ్డి అభిమానులు ఉన్నారు.

## గోల్డెన్ బేక్ హౌస్ ను ప్రారంభించిన మట్టా

- ప్రజలకు నాణ్యమైన తినుబండారాలను అందించాలి మట్టా





**సత్తుపల్లి జూన్08 (ప్రజా జ్యోతి)**పట్టణంలోని బస్టాండ్ ఇన్ గెట్ ఆపోజిట్ లో గల గోల్డెన్ బేక్ హౌస్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన బేక్ హౌస్ ను పరిశీలించారు. అనంతరం షాపు నిర్వాహకులు అబ్బు, అష్రాఫ్, అఫ్జల్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నూతన వ్యాపారం అభివృద్ధి చేస్తే,కొంత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని, ఆహార ప్రియులకు మెరుగైన ఆహార అందించాలని, మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏలూరి రవి, కాంగ్రెస్ నాయకులు, మట్టా అభిమానులు ఉన్నారు.

# మండలంలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం

- ఉపాధి హామీ కూలీలతో తన సొంత పొలంలో పనులు
- సొంత పొలంతో పాటు తన చుట్టాల ఊరికి కూడా ఉపాధి హామీ కూలీల తరలింపు
- ప్రతిరోజు ఒకరిద్దరూ తప్పనిసరి తన సొంత పొలంలో పనిచేయాల్సిందే
- మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- బోనకల్ మండలంలో ఓ గ్రామ పంచాయతీలో ఈ ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరు ఇది
- చోద్యం చూస్తున్న అధికారులు
- అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి
- కోరుతున్న ఆ గ్రామపంచాయతీ ఉపాధి కూలీలు

**బోనకల్, జూన్ 8 (ప్రజా జ్యోతి):** మండలంలో ఓ గ్రామ పంచాయతీలో ఈజీఎస్ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం రోజురోజుకు మితిమీరుతోందని విశ్వసనీయ సమాచారం.? ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతిరోజు తన సొంత పొలంలో ఒకరిద్దరిని పంపి ఉపాధి హామీ పనులు చేయించుకుంటున్నట్లు ఆ గ్రామ పంచాయితీ ఉపాధి కూలీలలో గుసగుసలు వినిపిస్తున్నాయి.? అయితే అతని ఇష్టారాజ్యంతో తన సొంత పొలంలోనే కాకుండా తన చుట్టాలకు సంబంధించిన వారికి కూడా పక్క ఊరికి ఈ గ్రామపంచాయతీ ఉపాధి కూలీలను పంపిస్తున్నట్లు ఆ గ్రామపంచాయతీలో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయితే ఈ ఫీల్డ్ అసిస్టెంట్ కు ఇంత ధైర్యం ఎలా వచ్చింది అనేది గ్రామంలో నడుస్తున్న చర్చ.? ఎవరి అండదండలతో చేస్తున్నాడు అర్థం కాని పరిస్థితి. ఎవరు ఆ ఫీల్డ్ అసిస్టెంట్ అనుకుంటున్నారా. బోనకల్ మండలంలో 22 గ్రామపంచాయతీలో ఉన్న ఓ గ్రామపంచాయతీలో ఉన్న అతడే ఈ ఫీల్డ్ అసిస్టెంట్. తన సొంత పొలంలో కూలీలను పెట్టుకుంటే ఖర్చు ఎక్కువగా అవుతుందని ఇది అదునుగా భావించి ఎవరు పట్టించుకోరులే అనుకుని అధికారులను అలుసుగా తీసుకొని అంతా నా చేతిలోనే గా అని భావించి ఇష్టారాజ్యంగా తన సొంత పనులకు ఉపాధి కూలీలను వాడుకుంటున్నట్లు ఆ గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.? అతని ఇష్టారాజ్యం కష్టపడి పనిచేసే ఉపాధి కూలీలపై అధికంగా భారం పడుతుందని ఆ గ్రామంలో పలువురు అంటున్నారు.? అంతేకాకుండా ఆ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఇంకా మరెన్నో ఆరోపణలు ఉన్నాయంటూ గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.? ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పక్షం లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామస్తులు అంటున్నారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

- ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ జ్యోతి కొండ
- ఉన్నత విద్య లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి
- శుభ్రమైన పాఠశాలలే విద్యార్థుల విజయానికి బాటలు
- విద్యా ప్రమాణాల పెంపుపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలి
- పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఎంపీడీవో రురావత్ రమాదేవి




**బోనకల్, జూన్ 8(ప్రజా జ్యోతి):**విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని బోనకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమాదేవి పేర్కొన్నారు. సోమవారం బోనకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండతో కలిసి ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులతో వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన అధికారులు పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై చర్చించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, పఠన సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ...గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.పాఠశాలలు కేవలం చదువు చెప్పే కేంద్రాలు మాత్రమే కాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతలను నేర్పించే ఆలయాలుగా ఉండాలని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, ఉపసర్పంచి బానోతు కొండ, పంచాయతీ వార్డు సభ్యులు.. మరిదు శేషు, అంతటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరుపల లావణ్య, తాళ్లూరు జ్యోతి, షేక్ నౌషిన్, స్థానికులు టైగర్ విజయ్, షేక్ బాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని సొసైటీ సీఈఓ శ్రీనివాస్ కు ఘన సన్మానం



**చింతకాని జూన్ 08ప్రజాజ్యోతి :**మండల కేంద్రంలో ఉన్నటువంటి సహకార సంగం ద్వారా కొనుగోలు చేసిన దాదాపు తొమ్మిది లక్షల బస్తాలను సొసైటీ ద్వారా కాటాలు వేసి ఎగుమతి చేయడం జరిగింది.చింతకాని మండలంలో కాట వేసిన ప్రతి గింజను లారీల ద్వారా గోదాం చేర్చి ప్రతి రైతు దగ్గర నుండి కాట వేసిన ప్రతి గింజను సకాలంలో లారీలు ద్వారా గోదాం కు చేర్చినారు.ఎంతో ఒత్తిడికి గురి అయిన వాటిని నేర్పుతో రైతులకు సేవలు అందించిన సీఈఓ శ్రీనివాస్ కు మండల నాయకులు రైతులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. రైతుల ముసుగులో కొంతమంది నాయకులు ఆటంకాలు సృష్టించినప్పటికీ ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా రైతులకు మేలు చేయడంలో సిఈఓ శ్రీనివాసరావు సక్సెస్ అయ్యారని మండల నాయకులు కార్యక్రమంలో ప్రశంసించారు ఈ కార్యక్రమంలో సంఘరైతులు చైర్మన్ శేఖర్ రెడ్డి మరియు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, మండల అధ్యక్షులు కొల్లి గోవిందరావు కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,కొప్పుల గోవిందరావు నాన్నక కోటయ్య, మరియు సొసైటీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నరు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- మధిర సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు. వాణిశ్రీ.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సోమవారం నాడు ఎర్రుపాలెం మండలంలోని విత్తన దుకాణాలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల ప్రత్యేక అధికారి అయిన వాణిశ్రీ గారు సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయిన ఎర్రుపాలెం ఎఓ బోయినపల్లి సాయి శివ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు మరియు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు.

హెచ్ టి, గడ్డిమందు తట్టుకునేది,కాటన్ నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు.

ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు. మండలంలో 13550 పత్తి విత్తనాల పాకెట్స్ మరియు 15252 మిరప విత్తనాల పాకెట్లు, అలాగే వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు విత్తనాల కోసం ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.

## చింతకాని సొసైటీలో జీలుగులు, జనుములు పంపిణీ



**చింతకాని జూన్ 08ప్రజాజ్యోతి :** చింతకాని మండల కేంద్రంలో ఉన్నటువంటి సొసైటీ వద్ద ఈరోజు జీలుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు నుండి రైతులకి అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్క రైతు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నెబోయిన గోపి, సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, సీఈఓ శ్రీనివాస్. డైరెక్టర్ కొల్లి గోవిందరావు నన్నాక కోటయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, మరియు సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మారుమూల నుండి మహోన్నత శిఖరం

- పదవి దిగిన సేవా ఆగదు జెన్కో రత్నం రత్నాకర్



**కల్లూరు, జూన్ 08 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం నుండి తెలంగాణ స్టేట్ జెన్కో చీఫ్ ఇంజనీర్ జనరేషన్ ఉన్నత స్థాయి అధికారిగా సేవలు చేయటం ఎంతో అభినందనీయమని ఎం ప్రభాకర్ చీఫ్ ఇంజనీర్ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలోని విజ్ఞాన్ విహార్ అంబేద్కర్ నగర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ జెన్కో చీఫ్ ఇంజనీర్గా పదవి విరమణ పొందిన పప్పుల రత్నాకర్ కు ఘనంగా అభినందన సభ ప్రముఖులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భూపాలపల్లి డి పి ఆర్ ఓ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి తెలంగాణ రాష్ట్రంలోని జెన్కో చీఫ్ ఇంజనీర్గా ఎన్నో సేవలు అందించి రాష్ట్ర ప్రజలకు విద్యుత్ వెలుగులను నిరంతర అందించడమే కాక ఎందరో జీవితాలలో వెలుగులు నింపిన మహా వ్యక్తి జన్కో చీఫ్ ఇంజనీర్ పప్పుల రత్నాకర్ తాను పదవి విరమణ ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తన కుటుంబంలో 11 మందిని ఇంజనీర్లుగా తయారుచేసి ఆదర్శంగా నిలిచారని కుటుంబంలో ఒక వ్యక్తి ప్రభుత్వం ఉద్యోగం సాధించి తన కుటుంబీకుల వాళ్లకు సైతం చదివే బంగారు భవిష్యత్తుగా తానే ఆదర్శవంతుడిగా నిరూపించి ప్రతి ఒక్కరిని చదివించి వారిని ఎలక్ట్రికల్ ఇంజనీర్లుగా ఉద్యోగాలలో ఉన్నత స్థాయి చేరుకునేలా వెలుగులు నింపిన మహనీయుడు పప్పుల రత్నాకర్ అని చిన్ననాటి నుండే చదువులపై ఆసక్తితో పదో తరగతిలోని టాపర్గా నిలిచి ఆ తరువాత అంచలంచలుగా జన్కో ఏఈ నుండి తెలంగాణ స్టేట్ జెన్కో చీఫ్ ఇంజనీర్ గా దళిత శిఖరాన్ని అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం పప్పుల రత్నాకర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది వైస్ కే గాని మనసుకు కాదని ఎప్పుడు అన్నివేళలా అందరికీ తోడుగా నిలిచి నా వంతు సహాయ సహకారాలను అటు అధికారులకు ఇటువంటి విద్యార్థులకు కుటుంబాలకు అందుబాటులో ఉంటానని నిరుపేద కుటుంబంలో జన్మించి నేడు ఇంత గొప్ప స్థాయికి తీసుకువచ్చిన తల్లిదండ్రుల రుణాన్ని మరి ఎప్పటికీ మరువనని గ్రామ ప్రజలకు తన జ్ఞాపకాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ డాక్టర్ వీరస్వామి డాక్టర్ వెంకట నరసయ్య ఎం పుల్లయ్య పి దాసు, రవీందర్, ఎస్ శ్రీనివాసరావు యు నాగరాజు పేరువంచ, చెన్నూరు గ్రామ సర్పంచులు నిర్మల మోహన్ రెడ్డి, జె శ్రీనివాసరావు, డాక్టర్ ప్రవీణ్ జయభాస్కర్, ఉదయభాస్కర్, శరత్, రాఘవులు, రత్నాకర్ విజ్ఞాన్ విహార సభ్యులు పాల్గొన్నారు.

## నిదానపురంలో బడిబాట కార్యక్రమం



**మధిర ప్రజా జ్యోతి** ప్రభుత్వ బడులే భవిష్యత్ కు బంగారు బాట అని చాటిచెప్పేలా నిదానపురంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కలిసి ఇంటింటికీ వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రచారం చేపట్టారు. బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారి ఉపాధ్యాయులు శివరామ కృష్ణ, కవితతో పాటు గ్రామపంచాయతీ ప్రతినిధులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, అలాగే ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకం గురించి వివరించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఉపాధ్యాయులు... ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి బడిబాట పట్టాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## చుండ్రుపట్లలోఎస్ఐఆర్-2026 అనామలీలపై సబ్-కలెక్టర్ తనిఖీ



**కల్లూరు, జూన్ 08: ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐఆర్) 2026 కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీల పరిష్కార ప్రక్రియను సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు నెం. 84, 85, 86 మరియు 87లలో ఓటరు జాబితాకు సంబంధించి గుర్తించిన సమస్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా అన్ మ్యాప్డ్ కేసులు, డూప్లికేట్ నమోదులు, చిరునామా మార్పులు, కుటుంబ అనుసంధాన సమస్యల వంటి అనామలీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు చేపడుతున్న ఇంటింటి ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి కేసును నిబంధనల మేరకు వేగంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో స్వచ్ఛత, ఖచ్చితత్వం, పారదర్శకత ఉండేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న అన్ని అనామలీ కేసులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత సిబ్బందికి స్పష్టం చేశారు. ఎస్ ఐఆర్-2026 లక్ష్యం ప్రకారం ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో మిస్ కాకూడదని, అనర్హుల పేర్లు తొలగించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## రేషన్ డీలర్ మృతికి తహసీల్దార్ నివాళులు



**ఎర్రుపాలెం జూన్ 8 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బాణాల వెంకటరమణ(47) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణం వార్త విన్న వెంటనే తహసీల్దార్ కె. సునీత ఎలిజబెత్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. బాణాల వెంకట రవణ పార్థవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎర్రుపాలెం మండల తాసిల్దారి సుజాత. ఎలిజిబెత్ ఆమె వెంట సర్పంచ్ బలుసు పాటి జయరాజ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

## మనసు పడే ఆవేదన

కనుపాపల వెనుక దాగిన కన్నీటి గాథ మనిషి,
నవ్వుల ముసుగులో ఏడ్చే ఒంటరి పక్షి మనిషి.
రెక్కలున్నా ఎగరలేని పంజరపు బతుకు వాడిది,
ఆశల పల్లకిలో మోసే నిరాశల బరువు వాడిది.
పరుగెడుతున్నాడు కాలంతో పాటు ఎక్కడికో తెలియక,
అలసిపోతున్నాడు రోజువారీ పోరాటంలో గెలవక.
సొంత బంధాలే గాయాలు చేస్తుంటే తట్టుకోలేడు,
మనసులోని బాధను ఎవరికీ చెప్పుకోనూ లేడు.
కోట్ల జనాల మధ్యన ఉన్నా ఒంటరితనమే తోడు,
కల్మషం లేని స్నేహం కోసం నిరంతరం వాడి వెతుకులాట.
డబ్బు వెనుక పరుగెత్తి ప్రశాంతతను అమ్ముకున్నాడు,
చివరకు మిగిలిన శూన్యంలో తనేంటో వెతుక్కుంటున్నాడు.
పగలు చూపే నవ్వుల వెనుక రాత్రి నిద్రలేని రంగులు,
గుండె గదిలో దాచుకున్న ఎన్నో మౌన రోదనలు.
యంత్రాల ప్రపంచంలో తానూ ఒక యంత్రమయ్యాడు,
మనిషిగా పుట్టి మనశ్శాంతికి దూరమయ్యాడు.
పైకి కనిపిస్తున్నంత సుఖంగా లేదు వాడి జీవనం,
లోలోపల రగులుతున్న ఒక నిశ్శబ్ద అగ్నిపర్వతం.
ఆవేదనల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాడు,
కన్నీటి సముద్రంలో నవ్వుల పడవను నడుపుతున్నాడు.



**అంతోటి శ్రీనివాస్**
ప్రజా జ్యోతి పత్రిక జిల్లా బ్యూరో

## ఎస్సైగా మాచినేని రవి బాధ్యతలు



**బోనకల్, జూన్ 8 (ప్రజా జ్యోతి):** బోనకల్ నూతన ఎస్సైగా మాచినేని రవి సోమవారం రాత్రి అధికార బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు బోనకల్ ఎస్సై గా విధులు నిర్వహించిన పొదిలి వెంకన్న ఖమ్మం విఆర్ఓ కు బదిలీపై వెళ్ళారు. ఖమ్మం సిసిఆర్బి లో విధులు నిర్వహిస్తున్న మాచినేని రవి బదిలీపై బోనకల్ కు వచ్చారు.ఈ సందర్భంగా బోనకల్ నూతన ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని , అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆచార్య జయశంకర్ బడిబాట గ్రామ సభ నిర్వహణ

- ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- సిపిఎం నాయకులు భూక్య నాగేశ్వరరావు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డులో సోమవారం 1వ వార్డు సభ్యుడు భూక్యా నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలను గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా 2026–27 విద్యా సంవత్సరానికి గ్రామంలోని 5 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా, గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడులను ఆదరించాలని గ్రామ పెద్దలు సూచించారు. అలాగే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించని పక్షంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను గ్రామసభలో చర్చించి తీర్మానం చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవిరేణి నాగరాజు, 7వ వార్డు సభ్యురాలు అవిరేణి స్వరూప, గ్రామ పెద్దలు గురవయ్య, కోటయ్య, బాబు, చెక్కల లక్ష్మయ్య, వెంకన్న, మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగిశెట్టి రమేష్, సీఆర్పీ అజ్మీరా హరి, వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధులు పుల్లయ్య చిత్రపటానికి నివాళులు

**చింతకాని జూన్ 08 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని నాగులంచ గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు యడ్లపల్లి పుల్లయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, అంబటి లచ్చయ్య, నల్లూరు రమేష్, సామినేని బాబురావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు,సామినేని అప్పారావు,యల్లంపల్లి సతీష్, నెల్లూరి రమేష్,తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, మద్దినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి మంజూరి పట్ల హర్షం...

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు చిత్రపటానికి పాలాభిషేకంతో నీరాజనం



**మధిర ప్రజా జ్యోతి** గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్న డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ బుచ్చిరామయ్య, కాంగ్రెస్ నాయకులు మాటూరుపేట గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. గ్రామానికి నూతన బ్రిడ్జిని మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతగా సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఆయన చిత్రపటానికి సోమవారం సాయంత్రం ఘనంగా పాలాభిషేకం చేశారు.ఏళ్లుగా వర్షాకాలంలో వాగు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు బ్రిడ్జి కోసం అనేక సార్లు విన్నవించారు. ప్రజల కష్టాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.దీంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ గ్రామ సమస్యను తన సమస్యగా భావించి బ్రిడ్జి మంజూరు చేసిన డిప్యూటీ సీఎం గారికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ బ్రిడ్జి వల్ల చుట్టుపక్కల 10 గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. వర్షాకాలంలో పిల్లలు బడికి, రైతులు పొలాలకు వెళ్లడానికి ఇక ఇబ్బంది ఉండదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, సీనియర్ నాయకులు అన్నెం కోటేశ్వరరావు,మాదాల రామారావు,నెల్లూరి రవి,తలపు రెడ్డి నాగిరెడ్డి, చిలువేరు బుచ్చి రామయ్య, చిలువేరు శాంతయ్య, దనిశెట్టి నరసింహారావు, ధనిశెట్టి భాస్కరరావు, పుప్పాల వెంకటేశ్వరరావు, దనిశెట్టి కృష్ణమూర్తి, దనిశెట్టి మురళి, ముదిగొండ నరసింహారావు, బాణాల రంగారావు, పంతంగి శ్రీనివాసరావు,కందుల భాస్కరరావు,మాదాల నరసింహారావు, రెంటపల్లి శ్రీనివాసరావు,రెంటపల్లి కోటయ్య పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి పత్రం

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోమవారం పలు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను అందజేశారు. ఎదులాపురం పాత పంచాయతీలో ప్రధాన సమస్యగా ఉన్న ఇండ్ల స్థలాలను పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ జరిగిన నష్టాన్ని కులంకుశంగా వివరించారు. ఈ సందర్భంగా 28, 29, 30, 31, 32 వార్డుల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ల ఏర్పాటు చేపట్టాలని కోరారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతంలోని విద్యుత్ లైన్‌ను త్రీ–ఫేజ్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ క్రాస్ రోడ్ నుంచి ఎదులాపురం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా వరంగల్ క్రాస్ రోడ్‌లోని శ్రీరామనగర్ ప్రాంతాన్ని వరద ముంపు నుంచి రక్షించేందుకు రిటైనింగ్ వాల్ ని ర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. రెవెన్యూ పాత మ్యాప్ ప్రకారం కా లువ ఆక్రమణకు గురైందని, దానిని వెంటనే తొలగించి కాలువను పునరుద్ధరించాలని మంత్రిని కోరారు. 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు పాల్గొన్నారు.

### ఎవరికైనా గొంది అవంతిక యొక్క ఒరిజినల్ 10 వ తరగతి మెమో దొరికినట్లయితే అప్పగించగలరని మనవి

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** నా పేరు గొంది అవంతిక మా తండ్రి, కుమారస్వామి , 35 సం రాయిగూడెం గ్రామం, కామేపల్లి మండలం ఖమ్మం జిల్లా, అను ఆమె తన స్వగ్రామమైన రాయగూడెం గ్రామం నుండి ఖమ్మం తన ఒరిజినల్ టెన్త్ SSC మెమో తీసుకుని వస్తూ ఉండగా మార్గం మధ్యలో మంచుకొండ గ్రామంలో ఆగి వాటర్ తాగే సమయంలో అప్పుడు ఒరిజినల్ SSC మెమో తనిఖీ చేసుకోగా ఉన్నది అని, అనంతరం రఘునాథపాలెం గ్రామ సెంటర్లో గల జిరాక్స్ సెంటర్ వద్ద ఆగి జిరాక్స్ తీసుకుందామని తన ఒరిజినల్ SSC మెమో తనిఖీ చేయగా కనిపించలేదని. అప్పటి నుండి రెండు రోజుల వరకు వెతికినా కానీ అట్టి SSC మెమో దొరకక పోవడం వలన ఈ పత్రిక ప్రకటన ద్వారా ఎవరికైనా గొంది అవంతిక యొక్క ఒరిజినల్ SSC మెమో దొరికినట్లయితే అప్పగించగలరని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునైనది.జి . అవంతిక Cell No : 7981893877

## గ్రామంలో తాగునీటికి కొత్త బోర్లు ప్రారంభం

- తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ చర్యలు
- బోనకల్ గ్రామంలో మూడు బోర్లను ప్రారంభించిన సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ



**బోనకల్, జూన్ 8(ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు మంచినీటి బోర్లను సోమవారం గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు.గ్రామంలోని బీసీ కాలనీలో ఆళ్ల వెంకటేశ్వర్లు ఇంటి సమీపంలో ఒక బోరు, మోర్ల రాములు ఇంటి వద్ద మరో బోరు, ఎస్టీ కాలనీలో గుగులోత్ వరాలు ఇంటి సమీపంలో మరో బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యంత ప్రాథమిక అవసరమని, గ్రామంలో ఎక్కడ నీటి కొరత తలెత్తినా వెంటనే పరిష్కరించే దిశగా గ్రామపంచాయతీ పాలకవర్గం పనిచేస్తున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని పేర్కొంటూ, గ్రామంలోని అన్ని కాలనీల్లో నీటి సమస్యలు లేకుండా చూడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులు ఈ బోర్ల ఏర్పాటుతో తమ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు,తేళ్లూరి రమేష్, నందమూరి సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు పోటు వెంకటేశ్వర్లు, అంతోటి శ్రీను, అంతోటి సునీత, జరుపల లావణ్య, తాళ్లూరి జ్యోతి, షేక్ నౌషిన్, మరిదు శేషు, షేక్ మీరా సాహెబ్, నాయకులు ఓరుగు నరసింహారావు, జరపల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ విజయ్, గుగులోతు స్వామి, గద్దె రామారావు, గంగుల త్రివేణి, జూపల్లి వీరమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది నాయకులు, కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.